
# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 19 | ఆగస్టు | 2023 | పేజీలు : 6



## రాజ్యదికార యోధుడు సర్వాయి పాపన్న: కలెక్టర్ కర్ణన్



**నల్గొండ - ఆగష్టు 18 ( మనం ప్రతి నిధి ):** బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో బి.సి.అభివృద్ధి సంక్షేమ సంక్షేమ శాఖ నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి,తెలంగాణ ప్రాంతాన్ని కాపా డిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, బి.సి.సంక్షేమ అభివృద్ధి అధికారి ఖాజా నజీం అలీ అఫ్సర్, సత్తయ్య గౌడ్,బి.సి.సంఘాల నాయకులు పాల్గొన్నారు

## బహుజనుల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్న గౌడ్

### – జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**భువనగిరి, ఆగస్టు 18 (మనం న్యూస్):** బహుజనుల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక అయిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల సమానత్వం, వారి సంక్షేమం కోసం ఎనలేని కృషి చేశారని జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టరు పూలవమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జయంతి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టరు భాస్కరరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్యా మాన్యా నాయక్, జిల్లా బిసి సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, ఇడి ఎస్.సి. కార్పోరేషన్ శ్యాంసుందర్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, బిసి కుల సంఘం నాయకులు ఏశాల అశోక్, కొత్త నర్సింహ్మా, అధికం లక్ష్మీనారాయణగౌడ్, బోలగాని జయరామ్ గౌడ్, కడారి వెంకటేశ్, మాటూరి అశోక్, బట్టు రామచంద్రయ్య, శివనాగేశ్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ టి.అనూరాధ, కల్లు గీత కార్మికుల సంఘం నాయకులు, ప్రజలు, జిల్లా అధికారులు, అనధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పరిశీలించిన నల్గొండ జిల్లా కలెక్టర్ కర్ణన్



**నల్గొండ, ఆగష్టు 18, ( మనం ప్రతి నిధి ):** నల్గొండ పట్టణం ఎస్.ఎల్.బి.సి.వద్ద నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ అర్.వి. కర్ణన్ పరిశీలించారు.మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో క్లాస్ రూం ల్లో కలియ తిరిగి పనులు పరిశీలించారు,పురుషుల, మహిళల హాస్టల్ ల భవన నిర్మాణ పనులు పరిశీలించారు.117 కోట్ల రూ. ల వ్యయం తో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ను 6 బ్లాక్ లుగా నిర్మిస్తున్నట్లు,నాలుగు బ్లాక్ లు జి౦3 ,రెండు బ్లాక్ లు జి౦2 భవనా లు గా నిర్మిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల సంస్థ డి. ఈ. లోక్ లాల్ కలెక్టర్ కు వివరించారు.ప్రిన్సిపాల్ క్వార్టర్,గెస్ట్ హౌజ్ భవనం జి౦3 గా నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఫస్ట్ ఫ్లోర్ లో ప్రిన్సిపాల్ క్వార్టర్,రెండవ,మూడవ ఫ్లోర్ లోరెండు గెస్ట్ హౌజ్ లు నిర్మిస్తున్నట్లు తెలిపారు.అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్ లోకారిడార్,రూమ్స్ ఫ్లోరింగ్ పనులు పూర్తి అయినట్లు,ప్రతి రోజూ 450 మంది వర్కర్ లతో పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు వివరించారు.పురుషుల హాస్టల్ జి౦4, మహిళల హాస్టల్ జీ౦5 ఫ్లోర్ లుగా నిర్మిస్తున్నట్లూ తెలిపారు.మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు 2024 మార్చి వరకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజ కుమారి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కొండల్ రావు,డి.సి.హెచ్.ఎస్. డా.మాతృ,తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాల సంస్థ డి. ఈ లోక్ లాల్ తదితరులు ఉన్నారు.

## నకిలీ అధికారిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు..!

### ..గత కొన్ని నెలలుగా ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ పేరిట హోటల్ వ్యాపారస్తుల నుంచి అక్రమ వసూళ్లపై ఫిర్యాదు చేసినట్లు వెల్లడి..!

**మిర్యాలగూడ ఆగష్టు 18 (మనం న్యూస్) :**

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలు ప్రధాన పట్టణ, రూరల్ ఏరియాల్లోన హోటల్, బేకరి ఇతర వ్యాపార నిర్వహకులకు

ఓ వ్యక్తి ఫోన్ చేసి తన పేరు జయప్రకాశ్ రెడ్డిగా పరిచయం చేసుకొని తాను ఫుడ్ ఇన్స్ స్పెక్టర్ ను, పోలీస్ డిపార్ట్ మెంట్ కు చెందిన అధికారిగా చెప్పుకుంటూ హోటల్స్, బేకరీలు, ఇతర ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వ్యాపారులను బెదిరించి, భయబ్రాంతులకు గురిచేసి అక్రమ వసూళ్ల కు పాల్పడుతుండడంపై ఈ నెల 17వ తేదీన జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి జిల్లా పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. జయ ప్రకాష్ రెడ్డి పేరిట 9311679167 నంబర్ నుంచి ఓ వ్యక్తి వ్యాపారులకు కాల్స్ చేసి మీ హోటల్ ఫుడ్ లో కల్తీ ఉందని క్వాలిటీ లేదని పాయిజన్ అయిందని ఇతర ఫిర్యాదులు అందాయని మీరు చలానా చెల్లించక పోతే మీ హోటల్స్ సీజ్ అవుతాయని బెదిరిస్తూ ఆన్ లైన్ ద్వారా డబ్బులను ట్రాన్స్ ఫర్ చేయించుకుంటున్నట్లు బాధితుల ద్వారా తమ దృష్టికి రాగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.సూర్యాపేట బాలాజీ హోటల్,మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో సోమనాథ్, నలగొండ, హాలియా ప్రాంతంలోని టిఫిన్ సెంటర్ల వ్యాపారులను బెదిరించి వారి నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడ్డట్లు తెలిపారు. సదరు నకిలీ అధికారి బాధితులకు ఫోన్ చేసిన ఆడియో, ట్రాన్స్ ఫర్ చేయించుకున్న ఆన్ లైన్ పే డీటైల్స్ ఉన్నట్లు చెప్పారు.

**హోటల్, స్వీట్లు, మిక్చర్ వ్యాపారులను బెదిరించి డబ్బులు దండుకుంటుండ్రు..!**

మిర్యాలగూడ పట్టణంలో హోటల్స్, స్వీట్ల మేకింగ్, బేకరి, ఫాస్ట్ ఫుడ్, ఇతర ఆహార పదార్థాలు, నూనె మిల్లుల యూనిట్లు, మిక్చర్, చెకొడీలు తయారీ వ్యాపారం భారీగా కొనసాగుతోంది. అయితే తరచూ జిల్లాతో పాటు మిర్యాలగూడలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు తనిఖీలను చేపడుతున్నారు.

క్వాలిటీ లేని హోటల్స్, స్వీట్స్, బేకరి ల ఓనర్లకు నోటీసులను ఇస్తూ కస్టమర్లకు క్వాలిటీ ఫుడ్ ను అందేల చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. అయితే ఇదే ఆసరాగా చేసుకుంటున్న కొందరూ తాము ఫుడ్ కమిషన్ ఆఫీసర్లు గా, వివిధ రకాల పేర్లతో ఫుడ్ క్వాలిటీ, లైసెన్స్ లేదని వ్యాపారులను బెదిరించి డబ్బులను దండుకోవటం ఆనవాయితీగా మారింది. తాజాగా జయ ప్రకాష్ రెడ్డి పేరిట మిర్యాలగూడ పట్టణ



కేంద్రంలోనీ సోమనాథ్ హోటల్ వ్యాపారి నుంచి రూ. 14, 300 గూగుల్ పే చేయించున్నది తెలిసిందే. సుమారు రెండు నెలల క్రితం పట్టణంలోని తాళ్లగడ్డ, చైతన్య నగర్, కుండల బజార్, కూరగాయల మార్కెట్ ప్రాంతంలోని స్వీట్లు, మిక్చర్ ఇతర ఆహార పదార్థాల విక్రయ దుకాణాలకు వెళ్లి మీరు రీయూస్ ఆయిల్, హానికర రంగులు వాడుతున్నారని కొందరూ బెదిరింపులకు దిగి డబ్బులు దండుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే వీరిని ఫుడ్ కమిషన్ అధికారులమని బెదిరించారా లేక ఆకతాయిల అనేది చర్చనీయాంశంగా మారింది. అయితే ఇటీవల కొందరూ వ్యాపారులను బెదిరించగా వారు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమై వెనకడుగు వేసినట్లు సమాచారం. అయితే పోలీస్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు వ్యాపారులతో మీటింగ్ లను ఏర్పాటు బెదిరింపులకు పాల్పడే వారిపై వ్యాపారులే ముందుకు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా భరోసా ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

# టైయిల్ పాండ్ భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి

## –మండల సిపిఎం కో కన్వీనర్ కుర్ర శివ నాయక్



**అడవిదేవులపల్లి, ఆగస్టు 18, (మనం న్యూస్ ):** టైయిల్ పాండ్ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని అడవిదేలపల్లి మండల సిపిఎం కో కన్వీనర్ కుర్ర శివ నాయక్ కోరినారు. నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండల పరిధిలోని టెయిల్ పాండ్ ప్రాజెక్టు కింద ముంపునకు గురైన చిట్యాల గ్రామాన్ని ఆయనశుక్రవారం సందర్శిౌచి వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుర్ర శివ నాయక్ మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండల సమీపంలో గల కృష్ణపట్టి ప్రాంతాల్లో ప్రవహిస్తున్న కృష్ణా నది పై టెయిల్ పాండ్ డ్యాం నిర్మించడంతో బ్యాక్ వాటర్ స్టోరేజ్ వల్ల చిట్యాల, నడిగడ్డ , జలకోటితండ గ్రామల చుట్టూ, ఇళ్లల్లోకితరచూ నీళ్లు రావడం వలన ఆయా గ్రామస్తులు చాలా ఇబ్బందులు పాలవుతున్నారని అన్నారు. తద్వారా వాళ్ళకి పునరావాసం కోసం గత 15 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న గ్రామస్తులు అనేక సార్లు ఉన్నత అధికారులకు, ప్రజాప్రతినిధు లకి,వేలసార్లు మొరపెట్టుకున్న వాళ్ల సమస్య కి పరిష్కారం ఇప్పడికి నెరవేరకపోవడం చాలా బాధాకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికల సమయంలో వచ్చి పునరావాసం కల్పిస్తామని చెప్పి హామీలు ఇస్తున్నారు కానీ అవి నేటికీ ఆ హామీలు అమలులోకి రావడం లేదని అన్నారు. బ్యాక్ వాటర్ స్టోరజీతో గ్రామ సమీపంలోకి అతిగా నీళ్లు రావడంతో ఆయా గ్రామస్తులు ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి నెలకొన్నది దీనితో గ్రామంలో ఉన్న ఇండ్లలోకి పలుసార్లు పాములు,మొసళ్లు, విషపురితమైన క్రిమికీటకలు ప్రవేశిస్తూడం తో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారని తెలిపారు.ప్రజాప్రతినిధులు అధికారులు పునరావాసం కోసం ఆయా గ్రామాలలో పలు మార్లు సర్వేలు నిర్వహించారు, కానీ ఇంతవరకు నష్టపరిహారం గాని పునరావాస చర్యలు గాని ఏ లాంటి సహాయ సహకారాలు గాని అందించడంలో అటు ప్రభుత్వము ఇటు జెన్కో అధికారులు నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారే తప్ప వాళ్ళ సమస్యను పట్టించుకోవడం లేదని అన్నారు.తక్షణమే సర్వే చేసిన వాటిని పునరావాస చర్యలు చేపట్టి చిట్యాల,నడిగడ్డ, జాలకోటి తండా గ్రామాల పూర్తిస్థాయిల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కల్పించి, నష్టపరిహారం చెల్లించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని తక్షణమే వాళ్లకి పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రామాంజనేయులు, హరినారాయణ, వెంకయ్య మట్టయ్య, బాబా , నాగేశ్వరరావు, దుర్గయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**కోదాడ, ఆగష్టు 18 (మనం న్యూస్) :** పట్టణ పరిధిలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో బహుజన బిడ్డ కొదమ సింహం,గోల్కొండ కోటను ఏలిన తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతినీ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు ఇన్చార్జి పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కిలాషాపురం కోట నుంచీ గోల్కొండ కోట వరకు బహుజన వీరులను కూడగట్టుకొని గొరిల్లా యుద్ధ వ్యూహంతో మొగల్ సామ్రాజ్యానికి వణుకు పుట్టించి గొరిల్లా యుద్ధాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మొదటి వ్యక్తి శివాజీ మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహరాజ్ బహుజనులను ఏకం చేసి భూస్వామ్య వ్యవస్థకు దోపిడీ దారుల ఆగడాలకు వ్యతరేకంగా అతి తక్కువ కాలములో ఏక్కువ సైన్యాన్ని కూడకట్టి గోల్కొండకోటను ఏలిన విప్లవ సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సర్దార్అనేగొప్పగా పిలుపించుకుని పరదేసీయుల మనసుని గెలుచుకున్నాడు. బహుజనుడు కావడమే తన చరిత్ర ను ఈరోజు వెలుగులోకి తీసుకరాకపోవడం ఒక ప్రదాన కారణము కావొచ్చు.అందుకే ఆయనకు సంబందించిన చరిత్ర ద్వారా ఆయనను సమాజానికి పరిచయం చెయ్యలేదు,ఆయన చరిత్రను పరిచయం చేస్తే ఎక్కడ బహుజనులు రాజ్యమేలుతరో అనే భయము ఆనాటి అగ్రవర్ణాల ఏత్తుగడకు ఇదొక నిదర్శనమని చెప్పొచ్చు.సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ ఆయన వీరోచిత పోరాటాన్ని మనం అలవర్చుకోవాలని దానికోసం యువత ముందుకు వచ్చి బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసి మేంబర్ కొండా భీమయ్య గౌడ్,జిల్లా ఉపాధ్యక్షుడు పిడమర్తి దశరథ,జిల్లా ఈసి మెంబర్ మాతంగి ఏసుబబు,జిల్లా కార్యదర్శి సాలె చంటి,నియోజకవర్గ అద్యక్షుడు కంభంపాటి శ్రావణ కుమార్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు చింతాల రమేష్,ప్రధాకార్యదర్శి యరసాని కృష్ణ యాదవ్,కార్యదర్శి చిన్నం ఇర్మియ,కంపాటి వీరస్వామి,కలకొండ భరత్,చిలుకూరు మండల అధ్యక్షులు కొండా ఉపేందర్ గౌడ్,అనంతగిరి మండల అధ్యక్షుడు నూకల గోపాలస్వామి యాదవ్,కోదాడ మండల అద్యక్షుడు మేరే ఎల్లయ్య,అనంతగిరి మండల ఉపాధ్యక్షుడు కరిష ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**బీబీనగర్: ఆగష్టు18, (మనం న్యూస్):** సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు మండల కేంద్రంలో పాపన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా రాష్ట గౌడ సంఘం నాయకులు, సినీ నటుడు పంజాల జైహింద్ గౌడ్, భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పంజాల రామాంజనేయులు గౌడ్ లు పాల్గొని పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, బహుజనుల కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, టంటం జహంగీర్, పంజాల వెంకటేష్ గౌడ్ , పంజాల సత్తయ్య గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, బండారి ఆగమయ్య గౌడ్, కొంతం లింగయ్య గౌడ్, నారగోని మహేష్ గౌడ్, చెరుకు బాలరాజ్ గౌడ్, సుర్వి వేణు గౌడ్, కాసుల సత్తయ్య గౌడ్ , ఓరుగంటి శ్యామ్ గౌడ్, తాళ్ల జంగయ్య గౌడ్, కాసుల వెంకటేష్ గౌడ్, కాసుల మహేష్ గౌడ్, కాసుల రఘు గౌడ్, రాళ్లబండి మహేష్ గౌడ్, పంజాల గణేష్ గౌడ్, పంజాల లాలయ్య గౌడ్, రమేష్ గౌడ్, కాసుల సాయి గౌడ్, కసగొని ఆంజనేయులు గౌడ్, పంజాల ఎల్లయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, బుయ్య సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

## సామాన్యుడు కూడా రాజు కాగలడని నిరూపించిన పాపన్న గౌడ్



**వలిగొండ, ఆగస్టు 18 (మనం న్యూస్):** భువనగిరి ఖిలా వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి 373జయంతిని పురస్కరించుకొని పూలమాల వేసి విద్యార్థులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ దున్నేవాడిదే భూమి గీసే వాడిదే చెట్టు అంశాలను ఆనాడే అమలుపరిచిన గొప్ప రాజు, వరంగల్ జిల్లా ఔషాపూర్ లో 1650 ఆగస్ట్ 18 న జన్మించిన సర్వాయి పాపన్న గౌడ్ సాధారణమైన గీత కార్మికుడని, నిజాం పోలీస్ ఒకానొక ఘటనలో తన మిత్రుణ్ణి చంపినందున అగ్రహోదగ్రుడై 25 మంది నిజాం పోలీసులను ఎదుర్కొని మట్టుబెట్టాడని అన్నారు. 5000 వేలమంది ప్రజలకు ఆయుధ శిక్షణను ఇచ్చి అతితక్కువ కాలంలో వరంగల్, గోల్కొండ లాంటి 25 కోట దుర్గాలను జయించి ఒకరకంగా ప్రస్తుత తెలంగాణ ప్రాంతాన్ని 25 సంవత్సరాల పాటు పరిపాలించాడని, ప్రపంచ చరిత్రలోనే ఒక సామాన్యుడు రాజై 25 ఏళ్ళు అత్యంత ప్రజాస్వామికంగా పరిపాలించిన దాఖలాలు అంతకు ముందు ఎక్కడా లేవని, అంత గొప్ప బహుజన రాజు అయిన పాపన్న ధన్యజీవి, పేదలకు, సామాన్యులకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అత్యంత స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ సమావేశంలో కోట నాని, నూకల శ్రీధర్, ఎండి షాదుల్లా, టి శ్రవణ్, కోట అభిషేక్, నవీన్ గౌడ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి కోపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏటీఎం కేంద్రం ఏర్పాటు

### ..ప్రారంభించిన సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్



**బీబీనగర్, ఆగస్టు18, (మనం న్యూస్) :** యాదాద్రి కో–ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పోచంపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీఎం కేంద్రాన్ని శుక్రవారం స్థానిక సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ గోసుకొండ సంజీవరావు, సీఈవో గొలనుకొండ రాంబాబు, డైరెక్టర్లు పోతంశెట్టి రవీందర్, దొంతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్, నరసింహ ధర్మయ్య, తాళ్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

**పెన్‌పహాడ్, ఆగష్టు18(మనం న్యూస్):** నాటి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకున్న మొదటి బహుజన వీరుడుగా నిలిచాడని సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అనంతారం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి సందర్బంగా పులవూలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ 13నెలల పాటు గోల్కొండ కోట ఖిల్లాను స్వాధీనం పరుచుకొని నాటి మొగల్ చక్రవర్తుల ఆరాచక పాలనకు అంతమొందించాడన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ మామిడి రేవతిపరందములు, దండెంపల్లి సత్యనారాయణ, వెంకన్న, సైదులు, పుట్ట సతీష్, వీరయ్య, రాజు, రాజేష్, రాములు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైటప్ పాపన్నగౌడ్ నివాళులర్పిస్తు

# ఘనంగా పాపన్న గౌడ్ జయంతి

**చింతపల్లి ఆగస్టు 18 (మనం న్యూస్):** బహుజన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న గౌడ ని గౌడ, గీత కార్మికుల సంఘం మండల అధ్యక్షులు, అనంతుల వెంకటయ్య గౌడ్, సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని కురుమేడ్ గేట్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అధికారికంగా జయంతిని నిర్వహించడనికీ గౌరవంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కోసం వచ్చిన అందరికీ వారు అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఆనాటి పరిస్థితులలో మోఘల చక్రవర్తుల పాలనను ఎదిరించడానికి సహా పెతమైన ధైర్యంతో ఎదుర్కొని 31 కోటలను జయించిన మహావీరుడు ఎంతోమంది రాజుల మట్టికరిపించి గోల్కొండ పిల్లలను తన గుప్పిట్లోకి తీసుకురావడం బహుజన నాయకులతో పాలనను కొనసాగించటం గొప్ప వ్యక్తిత్వం గల వ్యక్తి అని ఆమె కొనియాడారు.సర్దార్ సర్వాయి పాపన్న బహుజన నాయకుడు ప్రజానీకానికి ఆయన ఆదర్శమని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజా అన్ని కులాల ఏకం చేసి దళితుల బహుజనుల హక్కుల కోసం పోరాడిన పోరాట స్ఫూర్తితో ఈరోజు ఆయన జయంతి వేడుకల సందర్భంగా కిందిస్థాయి నుండి పై స్థాయి వరకు ఉన్న కుల సంఘాలు వారిని మనము సన్మానించి కోవడము మంచి సాంప్రదాయం అన్నారు. ప్రభుత్వం ద్వారా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పాఠశాలలో పాపన్న గారి జీవిత చరిత్రను చేర్చాలని కోరారు. తెలంగాణ తొలి రాజా బహుజన రాజాధికార పోరాటయోధుడు మొగలా దౌర్జన్యాలను ఎదురించిన తెలంగాణ ప్రాంతంను కాపాడి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అయినా జయంతి సందర్భంగా మహానుభావులు స్మరించుకుంటున్నామని పేర్కొన్నారు. గౌడ సంఘం జిల్లా నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్, అనంతుల పెద్ద మల్లేష్ గౌడ్, అనంతుల పెద్ద జంగయ్య గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 సంవత్సరాల క్రితమే బహుజన రాజ్యాధికారం తీసుకోవచ్చు గోల్కొండ కూడా పై జెండా ఎగడం జరిగిందన్నారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతల మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పందుల యాదయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, మైనార్టీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, అనంతల పవన్, పెద్ద జంగయ్య గౌడ్ ,మల్లేష్ గౌడ్ , గౌని రవి గౌడ్, కుంభం రామకృష్ణ గౌడ్ ఇంద్రకంటి మహేష్ గౌడ్ , గౌడ్ జెల్లా.నరసింహ గౌడ్, రాములు గౌడ్ , పడకంటి మదర్ గౌడ్, అల్వాల చింటూ, గజ్జ శ్రీకాంత్, శివ, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**చండూర్, ఆగష్టు 18( మనం న్యూస్ ):** చండూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో బడుగు బలహీనవర్గాల , బహుజన నాయకుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్373 జయంతి చండూరు మున్సిపాలిటీ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో చండూరు గౌడ సంఘం అధ్యక్షుడు భీమనపల్లి శేఖర్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్ గౌడ్, చండూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి వెంకటేష్ యాదవ్ గారు ఒకటో వార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న గారు, కోడి శీను గారుఆటట టౌన్ అధ్యక్షుడు భూత రాజు దశరథ గారు , గౌడ సంఘం నాయకులు పందుల సత్యం మోగదాల దశరథ, చిన్న దశరథ మొగుదాల వెంకన్న సరికొండ వెంకన్న పందుల వెంకన్న, తాందా రవి, పాలకూరి శీను, వెంకన్న, ప్రశాంత్, గణపతి ,ప్రవీణు రాజు శీను, స్వామి తదితరులు పాల్గొన్నారు

## మోత్కూరును రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చెయ్యాలి

### ..ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్



**మోత్కూరు, ఆగష్టు 18(మనం న్యూస్) :** మోత్కూరును రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ కుమార్ అన్నారు శుక్రవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని కళాశాలలో విద్యార్థులతో మాట్లాడారు అనంతరం ఆయన మాట్లాడుతూ రెవిన్యూ డివిజన్ ఇక్కడ లేకపోవడం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలు , విద్యార్థులు, యువకులు, యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న రెవిన్యూ కార్యాలయానికి వెళ్లాలంటే త్రీవ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉమ్మడి నల్లగొండలో అంత్యంత వెనుకబడిన ప్రాంత స్వయంగా తెలంగాణా ఉద్యమానికి ఊపిరి పోసి ప్రాణాన్ని సైతం లెక్క చేయకుండా ఉద్యమ కాగడా అయిన శ్రీకాంతాచారి మండలం మోత్కూర్ అభివృద్ధి కి ఆమడ దూరంలో ఉందన్నారు. ఈ మండలం అభివృద్ధి నోచుకోవాలంటే రెవిన్యూ డివిజన్ తక్షణం అవసరమన్నారు. ప్రజల,విద్యార్థుల ఇబ్బందుల దృష్ట్యా ఇక్కడ రెవిన్యూ డివిజన్ ఏర్పాటుకై ఎంపీ,ఎమ్మెల్యేలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ. జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,మండల అధ్యక్షులు ఇంజ ప్రశాంత్,సురేష్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## దత్తప్పగూడెం గ్రామానికి బాడీ ఫ్రీజర్ ను అందజేత

**మోత్కూరు, ఆగష్టు 18(మనం న్యూస్) :**మోత్కూర్ మండలం దత్తప్పగూడెం గ్రామానికి శుక్రవారం నూతనంగా కొనుగోలు చేసిన బాడీ ఫ్రీజర్ ను తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి గ్రామ ప్రజలకు అందజేశారు ఈ సందర్భంగా ఈ బాడీ ఫ్రీజర్ ను ఇప్పించిన దాత కంచర్ల రామకృష్ణారెడ్డి. కి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుగు శోభ సోమయ్య, కో ఆప్షన్ ఎంపీటీసీ ఎస్కే సాజిద్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్, ఉపసర్పంచ్ జోజప్ప, వార్డు మెంబర్లు గనగాని యాదగిరి, ఎలుగు గంగ మల్లు, పార్టీ సీనియర్ నాయకులు గుండు యాదయ్య, పనస రాములు, ఎలుగు ఐలయ్య కట్కూరి అంజిరెడ్డి, మామిడి వెంకటేష్, ఎలుగు మచ్చ గిరి, రహీంపాష, ముంత మల్లికార్జున్, ఆంజనేయులు, గనగాని పాండు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎస్ రద్దు చేయాలి: టిఎస్‌టిఎఫ్



**చింతపల్లి ఆగస్టు 18( మనం న్యూస్):** ఉపాధ్యాయ సమస్యల కోసం టి ఎస్ టి ఎఫ్ యూనియన్ అండగా ఉంటుందని జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో కలిసి శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులను జమ చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. మండల విద్యాధికారిణి ఏర్పాటు చేసి కేజీ బీబీ ఉపాధ్యాయులను సమాన పనికి సమాన వేతనము కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు సంపత్, ఇస్లావత్ హిమావత్, శ్రీరాములు, జె సత్యనారాయణ, గోవర్ధన్, రీష్యా జ్యోతి, నరసింహ, శ్రీనివాసు, ఆనంద్ బాబు, పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాని బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు18(మనం న్యూస్):** కార్యకర్తల కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. ఇటీవల పర్సాయపల్లి గ్రామంలో పొలం దున్నతుండగా ప్రమాదవశాత్తు రైతు మిడతపల్లి మల్లయ్య, ట్రాక్టర్ డ్రైవర్ పసుల రామలింగయ్యలు ట్రాక్టర్ క్రింద పడి మరణించడంతో వారి కుటుంబానికి తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ ఒక్కొక్కరి కుటుంబానికి రూ. 25000/- చొప్పున రూ. 50000/-లు మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల ద్వారా అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు పుప్పాల శేఖర్, దానం సుజాత యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు పి. యుగేందర్, ఎంపీటీసీలు రాచకొండ గీతసురేష్, కొప్పుల భరత్‌రెడ్డి, గోసుల విజయ్, మిర్యాల వెంకన్న, నర్సయ్య, ముత్తయ్య, నాగజ్యోతి, నర్సయ్య, రంగయ్య, లింగయ్య, సుధాకర్, వెంకన్న, వీరయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు18(మనం న్యూస్):** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి పశువైద్యాధికారి డాక్టర్ అర్జున్ అన్నారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈకార్యక్రమంలో వీఎల్‌ఓలు పద్మ, ఏకస్వామి, రైతులు పాల్గొన్నారు.

# నేడు మహిళలు ఒంటరిగా నడవలేని పరిస్థితి..

## – మాజీ ఎంపీ రవీంద్ర నాయక్



**నాగార్జునసాగర్ , ఆగస్టు 18 (మనం న్యూస్)**: రాష్ట్రంలో గిరిజనులు అనుభవిస్తున్న సమస్యలను పరిరక్షించాల్సి అవసరం ఎంతైనా ఉన్నదని గిరిజన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ అన్నారు. శుక్రవారం నాగార్జునసాగర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పట్ల చిన్నచూపు చూస్తుందని గిరిజనులు వేసిన ఓట్లతో గెలిచి గిరిజనులకు అన్యాయం చేస్తుందని, బిజెపి ప్రభుత్వం గిరిజనులకు అండగా ఉండి ఒక గిరిజన మహిళని రాష్ట్రపతిగా చేసిందని అదే విధంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో జనరల్ స్థానంలో రవి నాయక్ కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఆదరించిందని అన్నారు. అదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చిన భూములను లాక్కొని పేదలకు నామమాత్రంగా కేవలం 500 గజాలు ఇచ్చి మిగతా భూములను క్విడ్ ప్రోకో కింద తన అనుకూల వర్గాలకు దారదత్తం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.అదే విధంగా నేడు సమాజంలో మహిళలు ఒంటరిగా నడవలేని పరిస్థితులు నెలకొంటున్నాయని కామాంధులు దాడి చేస్తుంటే రక్షించాల్సిన రక్షకులే దాడి చేయడం శోచనీయమని ఎల్బీనగర్ లో గిరిజన మహిళపై జరిగిన ఘటనను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళల కోసం ఎన్ని చట్టాలను తీసుకొచ్చినా అవి పేరుకు మాత్రమే ఉంటాయి తప్ప అమలుకు నోచుకోవడం లేదని మహిళల పట్ల ఎవ్వరైనా అమానుషంగా ప్రవర్తిస్తే పోలీసులను ఆశ్రయిస్తారు. అలాంటిది పోలీసులే మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే న్యాయం ఎవరినీ అడగాలని రాత్రి మహిళ ఒంటరిగా కనిపిస్తే జాగ్రత్తలు చెప్పి పంపించాల్సిన పోలీసులే నకరకయాతన చూపించిన ఘటన అందుకు ఎల్ బి నగర్ లో జరిగిన దారుణ ఘటనే నిదర్శనమని అన్నారు. తరువాత వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని అప్పుడు అవినీతి రహిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# రైతుల అభ్యున్నతికి కృషి

## ... ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**బీనగర్** : రైతుల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని గూడూరు గ్రామ పరిధిలో 17 ఎకరాల విస్తీర్ణంలో రూ. ఒక కోటి 45 లక్షల వ్యయంతో భువనగిరి మార్కెట్ యార్డును నూతనంగా ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజెందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, నోముల పరమేశ్వర్ రెడ్డి, ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీలు గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, బీరు మల్లయ్య, రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ కొలుపుల అమరెందర్, మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరెందర్ గౌడ్, స్థానిక సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి, ఎంపీటీసీ తొర్పునూరి స్వప్నారాజశేఖర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతివేడుకలు



**చిట్యాల, ఆగస్టు 18( మనం న్యూస్ ):** చిట్యాల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి.పూలమాలలు వేసి నివాళులర్పించిన గౌడ సంఘం మండల అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్. చిట్యాల మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 377వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల గౌడ సంఘం అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో చిట్యాల మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు శకుస్థాపన పనులు మొదలు పెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పాపన్న గౌడ్ జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు సీఎం కేసీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీ బంధు పథకా లో గౌడ సామాజిక వర్గాన్ని చేర్చాలని రాష్ట్రవ్యాప్తంగా విజ్ఞప్తులు వస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రేగులగడ్డ నరసింహ గౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, పంతంగీ కరుణాకర్ గౌడ్, పబ్బతి సత్యనారాయణ గౌడ్, కూనూరు మల్లేష్ గౌడ్, మారగోని రమేష్ గౌడ్, దంతూరి సైదులు గౌడ్, మేకల సురేష్ గౌడ్ మేకల అంజన్ కుమార్ గౌడ్, కూనూరు మధు గౌడ్ పాల్గొన్నారు.

# చెన్నని రవి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## ..మానవత దృక్పథంతో స్పందించిన వాట్సాప్ గ్రూపు సభ్యులు



**భువనగిరి ప్రతినిధి, ఆగస్టు 18 (మనం న్యూస్):** రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు చెన్నని రవి అనారోగ్యంతో గత నెల క్రితం మృతి చెందాడు. తనకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారన్న విషయం తెలుసుకున్న మద్దెగల్ల నరసింహ (రిపోర్టర్) వారి కుటుంబానికి ఎలాగైనా సహకారం అందించి మేమున్నామన్న బరోసా కల్పించాలనే ఉద్దేశంతో వాట్సాప్ గ్రూపులు అంబేద్కర్ వారియర్స్, ప్రజావాణి గ్రంథాలయం, రంగమ్మ గూడెం ,ఇండియన్ గ్రూప్ మరి ఇతర గ్రూపులలో ఫార్వర్డ్ చేయగా తమకు తోచిన ఆర్థిక సహాయం అందించుటకు ముందుకు వచ్చి దాతల సహకారంతో 37,600/- రూపాయలు అందజేయడం జరిగింది. శుక్రవారం చెన్నని రవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రవి భార్య కవిత కు రూ. 37,600 లను అందజేశారు. ఈ సందర్భంగా రామన్నపేట వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ మాట్లాడుతూ వివిధ వాట్సాప్ గ్రూప్ లో ఉన్న దాతలు ముందుకు వచ్చి పేద కుటుంబాన్ని ఆదుకోవడం అభినందనీయమని, అతని ముగ్గురు ఆడ పిల్లలు కావడంతో వారి కుటుంబ భారం అధికమవుతుందని రవి కుటుంబానికి ప్రతి ఒక్కరు పెద్ద మనసుతో సహాయ సహకారాలు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో వారి కుటుంబాన్ని అదుకొనుటకు దాతలు ముందుకు రావాలని కోరారు. వారి పిల్లల చదువుల నిమిత్తం ఏదైనా అవసరం ఉన్న అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యుల సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కో కన్వీనర్ సుక్క శ్రవణ్ కుమార్ , కమిటీ సభ్యులు కక్కిరేణి విజయ్ కుమార్, ఏలూరి రవి, మేడి సంతోష్ కుమార్, సామాజిక కార్యకర్త వేముల సైదులు , గ్రామ యువకులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు , వెంకన్న, నరేష్, బోడ సైదులు , దుబాసి వెంకన్న , నల్ల పాపయ్య , ఈదులకంటి శివకుమార్ , ముసోజు నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

# వయ్యారి బామ కలుపు మొక్కపై అవగాహన



**త్రిపురారం, ఆగస్టు 18 (మనం న్యూస్):** త్రిపురారం మండలం కృషి విజ్ఞాన కేంద్రం కంపసాగర్ నందు వయ్యారి భామ కలుపు మొక్క పై అవగాహన కార్యక్రమం≈ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్ ,పల్లవి, వయ్యారిభామ కలుపుతో పంటకు వాతావరణం మానవాళిలో జరిగే నష్టాలను వివరించారు వయ్యారిభామ పంట పొలాలలో పోషకాలను తీసుకుని ప్రధాన పంటకు అందకుండా చేసి దిగుబడిని తగ్గిస్తాయని సూచించారు. ఇంటి పరిసరాలలో పెరిగే పుప్పడినే విడుదల చేయడం వలన దగ్గు, అస్తమ, శర్మ, సంబంధిత వ్యాధులు చెలరేగుతాయని తెలిపారు. కాబట్టి పూత దశకు రాకముందే వయ్యారిభామ కలుపు పీకి పారేయాలని సూచించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్ర పరిసరాలలో ఉన్న కలుపును తీసివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాది పాలెం, జప్తివీరప్ప గూడెం గ్రామాలకు చెందిన దాదాపు 30 మంది రైతులు పాల్గొన్నారు.

# బస్ స్టాప్ నిర్మాణం



**బీబీనగర్, ఆగష్టు18, (మనం న్యూస్):** మండలంలోని మహదేవపూర్ గ్రామంలో స్థానిక ఉపసర్పంచ్ దండెం అనితాప్రభాకర్ తన సొంత డబ్బులతో నిర్మించనున్న బస్ స్టాప్ పనులకు శుక్రవారం స్థానిక నాయకుల చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, కందాడి వెంకట్రామిరెడ్డి, దండెం వెంకటేష్, దండెం రవీందర్, మునిగల్ల కృష్ణ, చెవుల సత్తిరెడ్డి, మూల స్వామి, ఆకుల బాలకృష్ణ, మునిగల్ల మధు, ఆకుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులు ట్రాన్సురం ను అమర్చాలి



**అడవిదేవులపల్లి, ఆగస్టు 18, (మనం న్యూస్ ):** మండల పరిధిలోని బంగారికుంట తండా గ్రామపంచాయతీ సమీపంలో గల మోరస చేను దగ్గర ఓవర్ లోడు తో ట్రాన్స్ఫారం పనిచేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనితో కరెంటు లేక ఆయా పరిసర ప్రాంత పంట పొలాలకు నీరు లేక పొలాలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. కావున తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి పనిచేయని ట్రాన్సురం ను తీసివేసి మరల ఆస్థానంలో వేరె ట్రాన్సురం ను అమర్చాలని రైతులు వేడుకొంటున్నారు.

# ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు సకాలంలో అందించాలి

**– ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**




**భువనగిరి, ఆగస్టు 18 (మనం న్యూస్):** ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు సకాలంలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి , జీఓ 59, బీసి, మైనారిటీ లకు లక్ష ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ తదితర కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వివరిస్తూ తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో జిల్లాకు నిర్దేశించిన 17 లక్షల 67 వేల మొక్కలు నాటే లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, వాటికి వంద శాతం జియోట్యాగింగ్ చేపట్టడం జరిగిందని తెలిపారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకల ముగింపు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 26 వ తేదీన కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినందున ప్రతి గ్రామ పంచాయితీకి, మున్సిపల్ వార్డుకు 750 మొక్కలు చొప్పున 4 లక్షల మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో మరణించిన ఆసరా పెన్షన్ దారులకు సంబంధించి వారి భాగస్వామ్యుల నుండి 1269 దరఖాస్తులు రావడం జరిగిందని, వీటిలో 1261 దరఖాస్తులకు మంజూరు ఇవ్వడం జరిగిందని, మిగతా 8 దరఖాస్తులు సాంకేతిక సమస్యలతో వున్నాయని, వాటిని కూడా రేపటి లోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. బిసి బంధు సంబంధించి జిల్లాలో 14961 ఆన్లైన్ దరఖాస్తులు రాగా వీటిలో అర్హత గల వాటిని గుర్తించడం జరిగిందని, అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మైనారిటీ బంధు సంబంధించి జిల్లాలో 1772 ఆన్లైన్ దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. గొర్రెల పంపిణీకి సంబంధించి 2974 యూనిట్ల లక్ష్యానికి గాను 1035 యూనిట్లు గ్రౌండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, అధికారులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం- అస్తవ్యస్తం

–డ్రైనేజీ కాలువలు లేక రోడ్ల వెంట పారుతున్న మురుగునీరు – దోమలకు ఆలవాలంగా మురుగునీటి కాలువలు

**వేములపలి, ఆగస్టు 18( మనం న్యూస్ ):** మండల పరిధిలోని బుగ్గ బాయ్ గూడెం అపరిశుభ్రతకు కేరాఫ్గా మారింది. సుమారు 300 కుటుంబాలకుపైగా నివాస ముంటున్న గ్రామంలో చెత్తను సేకరించడంలో గ్రామపంచాయతీ నిర్లక్ష్యం ప్రదర్శించడంతో ఎక్కడ చెత్త అక్కడే దర్శనమిస్తుంది . దీనికి తోడు డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పాటు ప్రధాన రహదారి వెంట మురుగునీరు పారడంతో వాహనదారులకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు. పలు వీధుల్లో మురుగు కాలువలు సైతం అరకొరగా ఉన్నాయి. మురుగనీటి కాలువలన్నీ చెత్తాచెదారంతో నిండిపోయి దోమలకు నిలయాలుగా మారాయి. ఫలితంగా ప్రజలు సీజనల్ వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందని వాపోతున్నారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలలో స్వచ్ఛభారత్ మొదటిగా చెప్పవచ్చు. ఇందులో భాగంగానే ప్రతి పల్లెను, శుభ్రంగా ఉంచి రోగాలు లేని రాష్ట్రంగా చేయాలన్న ప్రభుత్వ ఆశయాలకు గ్రామపంచాయతీ సర్పంచ్ తూట్లు పొడుస్తున్నారు. ప్రభుత్వం గ్రామాలను, శుభ్రంగా ఉంచడానికి ప్రభుత్వం గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా తడి చెత్త పొడి చెత్త ను సేకరించిన వ్యర్థాలను, చెత్తను తరలించడానికి కోట్ల రూపాయలను ఖర్చు చేసి వాహనాలను సైతం ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామానికి చెత్త సేకరణ కేంద్రాలను సైతం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఇన్ని వసతులు కల్పించినప్పటికీ అటు అధికారులు కానీ, ఇటు ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోక పోవడంతో మురుగునీటి కాలువలను కొనేళ్లగా శుభ్రం చేయకపోవడంతో కాలువల్లో చెత్తా, చెదారం పేరుకుపోయి ఎక్కడ నీరు అక్కడ స్తంభించిదోమలకు ఆవాసాలుగా మారాయి. దోమల బెడద అధికమై విషజ్వరాలు ప్రబలితే తమ పరిస్థితి ఏంటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాదీ క్రమం తప్పకుండా పన్నులు వసూలు చేసే గ్రామపంచాయతీ అధికారులు గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టకపోవడం, డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడం దారుణమని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుని ఎప్పటికప్పుడు చెత్తతో పాటుగా, డ్రెయినేజీలు శుభ్రం చేసి సీజనల్ వ్యాధుల నివారణ కోసం పారిశుధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.





# సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళులర్పించిన ఎమ్మెల్యే పైళ్ల

**వలిగొండ, ఆగస్టు 18 (మనం న్యూస్):** వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం భువనగిరి పైళ్ల శేఖర్ రెడ్డి టసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల హక్కుల కోసం ఎంతో వీరోచితమైన పోరాటాలు నిర్వహించాడని ఆయన సేవలు అమోఘమని, ఆయన ఆశయం సాధన కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు, జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, ఎంపీపీ నూతి రమేష్ రాజు, ఉమా బాల నరసింహ, ఎంపీడీవో గీతారెడ్డి వలిగొండ ఎంపీటీసీలు పలుసం రమేష్, స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, నాయకులు చెరుకు శివయ్య గౌడ్, మాద శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బండారు బిక్షమయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ



**మునుగోడు ఆగష్టు 18(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని రామకృష్ణపురం గ్రామానికి చెందిన బి ఆర్ యస్ నాయకులు బండారు శ్రీనివాసు తండ్రి బిక్షమయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు విషయం తెలుసుకున్న ఎంపీపీ కర్నాటక స్వామి యాదవ్ శుక్రవారం రోజున వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కోసం కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఈద నిర్మల శరత్ బాబు మండల పార్టీ ఉపాధ్యక్షులు గుర్రం అంజయ్య ఎడవెల్లి సురేష్ రావిరాల కుమార్ స్వామి పెరుమళ్ళ ప్రణయ్ వార్డ్ మెంబర్ సంపంగి నరసింహ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరికలు



**బీబీనగర్: ఆగష్టు18, (మనం న్యూస్):** మండలంలోని అన్నంపట్ల, నెమరగొముల(దాయర) గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల భూపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు, నాయకులు ఆముదాల పాండు గౌడ్, సదాక్, శ్రీధర్, పంజాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే సునీత ఆర్థిక సాయం



**గుండాల,** మండలంలోని గంగాపురం గ్రామానికి చెందిన ఎండి చాంద్ మియా శుక్ర వారం రోజున గుండెపోటుతో మృతి చెందగా మృతుని కుటుంబానికి ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు 5000 రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చేపూరి వెంకన్న సర్పంచ్ దార సైదులు ఉపసర్పంచ్ కాశీ మంజుల ఎండి యాహూబ్ సోమన్న భూషణం పరుశరాములు ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.